ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.11.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఫార్ములా ఈ-రేస్ కుంభకోణంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావుపై విచారణ జరపడానికి అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ను కోరింది.
2. రాజకీయ కక్ష్యతో తనను జైలుకు పంపాలనుకునే వారి ప్రయత్నాలకు లొంగేది లేదని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు.
3. దేశంలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోనేందుకు, జాతీయ ఉగ్రవాద వ్యతిరేక విధానం, వ్యూహాన్ని కేంద్ర ప్రభుత్వం త్వరలో అమలు చేస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు.
4. ప్రభుత్వ ఉద్యోగ నియమకాల్లో నియమ, నిబంధనలను పరీక్షల ప్రక్రియ మధ్యలో మార్చలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

**KTR:**

ఫార్ములా ఈ-రేస్ కుంభకోణంలో మాజీ మున్సిపల్ శాఖ మంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వహాక అధ్యక్షుడు తారక రామారావుపై విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నుంచి అనుమతి కోరింది. లండన్ కు చెందిన రేస్ నిర్వాహకులకు 55 కోట్ల రూపాయలు ముందుగా చెల్లించిన అవకతవకలపై అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు చేస్తోంది. తారక రామారావు పై విచారణ రాజకీయ నిర్ణయం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయ అధికారి ఒకరు తెలిపారు. పరిపాలనా ప్రక్రియలో భాగంగా అవినీతి నిరోధక శాఖ ఏసిబి కూడా అనుమతి కోరిందని ఆయన అన్నారు. మాజీ మంత్రి రామారావు

ఆదేశాలతో అప్పటి హెచ్ఎండిఏ మెట్రో పొలిటన్ కమీషనర్, సీనియర్ ప్రభుత్వ అధికారి అరవింద్ కుమార్ చెల్లింపులకు ఆమోదం తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నప్పటికి గత ప్రభుత్వం నిబంధనలకు విరుద్దంగా ఆర్బిఐ నుండి అనుమతి పొందకుండా చెల్లింపులు జరిపారు.

**DESK**

**REACTION:**

హైదరాబాద్ కు పెట్టుబడులు తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించిన విషయంలో తనపై రాజకీయ కక్ష్యతో జైలుకు పంపాలనుకునే వారి ప్రయత్నాలకు లొంగేది లేదని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. ఫార్ములా ఈ రేస్ కోసం ప్రభుత్వం దాదాపు 40 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. తెలంగాణ ఈ మొబిలిటి వారోత్సవంలో జరిగిన పలు కార్యక్రమాలలో భాగంగా ఫార్ములా ఈ రేస్ జరిగిందని అన్నారు. ఇందువల్ల అనేక కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చాయని అన్నారు. ఈ ఫార్ములా రేసు వల్ల సుమారు 7 వందల కోట్ల రూపాయల ఆర్థిక ప్రయోజనం కలిగిందని, 15 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు, వేలాది ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. హెచ్ ఎం డి ఏ, ఎఫ్ ఐ ఏ, స్పాన్సర్ల మధ్య త్రైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఈ నిధులు వచ్చాయని చెప్పారు.

PN

**<u>శ్రీధర్ బాబు</u>**

ప్రజల అభివృద్ధి , సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టిందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈరోజు పెద్దపల్లి జిల్లా, మంథనిలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రస్తుతం అందుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు గాని, భవిష్యత్తులో అమలు చేసే పథకాలకు ఎటువంటి సంబంధం లేదని , సర్వే

వల్ల పథకాలు కోల్పోతారని కొంతమంది అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ,
ఇటువంటి అపోహలను ప్రజలు నమ్మవద్దని మంత్రి కోరారు.

పీటీసీ, పెద్దపల్లి

<u>**దామోదర రాజనరసింహ**</u>

మార్కెట్ పాలకవర్గాలు రైతు సంక్షేమానికి కృషి చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ అన్నారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహం మాట్లాడుతూ ... మార్కెట్ పాలక వర్గాలు రైతు సంక్షేమాన్ని కృషి చేయాలని, రైతు పండించిన పంటకు సరైన మార్కెట్ సౌకర్యం కల్పించినప్పుడే పాలకవర్గాల లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ ,
తదితరులు, పాల్గొన్నారు.

పిటిసి, సంగారెడ్డి

<u>**ప్రత్యేక రైళ్లు**</u>

దేశ వ్యాప్తంగా దీపావళి, ఛాత్ పండుగ సందర్భంగా 7 వేల 724 ప్రత్యేక రైళ్లను ప్రయాణికుల కోసం నడిపింది. గత సంవత్సరం భారత రైల్వే 4 వేల 500 ప్రత్యేక రైళ్లను నడిపింది. అలాగే దక్షిణ మధ్య రైల్వే దీపావళి పండుగ సందర్భంగా ఇప్పటివరకు 860 ప్రత్యేక రైళ్లను నడిపింది. గత సంవత్సరం కంటే 226 రైళ్లు ఎక్కువ. నిన్న ఒక్క రోజు 36 ప్రత్యేక రైళ్లు నడపగా , ఈరోజు 29 ప్రత్యేక రైళ్లను నడుపుతుందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. పండుగల సందర్భంగా పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకొని పెద్ద సంఖ్యలో రైళ్ళను నడిపినట్లు దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక రిలేషన్స్ అధికారి A శ్రీధర్ చెప్పారు.

(సౌండ్ బైట్-శ్రీధర్)

--------MSL/SDP

**పొంగులేటి**

పేదలకు సేవ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పది నెలల్లో 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వం దేనని, రాష్ట్రంలో హైదరాబాద్ పట్టణం తర్వాత అన్ని రంగాలలో రెండవ పట్టణంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామని , మామునూరు విమానాశ్రయాన్ని పునరుద్ధరిస్తామని తెలిపారు.

పి.టి.సి, మహబూబాబాద్

**కో-ఆర్డినేటర్లు నియామకం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో రేపు నిర్వహించనున్న మూసీ పునరుజ్జీవ యాత్రకు కో-ఆర్డినేటర్లను ప్రభుత్వం నియమించింది. తుంగతుర్తికి సామ అభిషేక్ రెడ్డి, నకిరేకల్ కు డి. వెంకట రమణ, భువనగిరికి రెడ్డి శిరీష్ రెడ్డి, ఆలేరుకు సైదయ్య బాబులు కో-ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు టి. కుమార్ రావు తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూచనల మేరకు వీరిని నియమించామని వెల్లడించారు.

పీటీసీ, యాదాద్రి భువనగిరి

**NITI-MSME:**

దేశంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు MSME నుంచి సుమారు 40 శాతం ఎగుమతులు జరుగుతున్నాయని నీతి ఆయోగ్ సిఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... MSME లు

ఎదుర్కొనే మూలధనం, నిబంధనలు, సాంకేతిక పరిజ్ఞానం వంటి సవాళ్ల గురించి ఆయన ప్రముఖంగా మాట్లాడారు. ఈ సవాళ్లను పరిష్కరించేందుకు  ఎలక్ట్రానిక్స్, ఆటో కాంపోనెంట్స్ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు నీతి ఆయోగ్ పనిచేస్తుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి గురించి ఆయన మాట్లాడుతూ... మౌళిక సదుపాయలలో పెట్టుబడులు, మూలధన వ్యయం దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించాయని సుబ్రహ్మణ్యం అన్నారు.

**NSD**

**DAY AMIT SHAH:**

దేశంలో ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, ఉగ్రవాద వ్యతిరేక వ్యవస్థను నిర్మించేందుకు జాతీయ ఉగ్రవాద వ్యతిరేక విధానం, వ్యూహాన్ని ప్రభుత్వం త్వరలో అమలు చేస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ నిర్వహించిన  రెండు రోజుల ఉగ్రవాద వ్యతిరేక సదస్సులో అమిత్ షా మాట్లాడుతూ... గత దశాబ్ద కాలంలో ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఉగ్రవాద నిర్మూలనకు పటిష్టమైన వ్యవస్థను ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. ఉగ్రవాదాన్ని ఎంతమాత్రం ఉపేక్షించకూడదన్న నరేంద్రమోదీ పిలుపుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని అన్నారు. గడిచిన పదేళ్లలో ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు దేశంలో పటిష్టమైన ఉగ్రవాద వ్యతిరేక వ్యవస్థను ఏర్పాటు చేశామని అమిత్ షా ఈ సందర్భంగా తెలియజేశారు. 2006 నుండి 2013 సంవత్సరాలతో పోలిస్తే 2014 నుండి 2021 లో ఉగ్రవాద ఘటనలు 70 శాతానికి తగ్గినట్లు కేంద్ర హోం మంత్రి చెప్పారు.

**NSD**

**SC-RECRUITMENT:**

ప్రభుత్వ ఉద్యోగ నియమకాల్లో నియమ, నిబంధనల పరీక్షల ప్రక్రియను మధ్యలో మార్చలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియామక ప్రక్రియలో ముందుగా నిర్దేశించిన నిబంధనలను మధ్యలో మార్చడం సాధ్యం కాదని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్

నేతృత్వంలోని ఐదురుగు న్యాయమూర్తుల ధర్మాసనం పేర్కొంది. ఎంపిక నింబంధనలు ఏకపక్షంగా ఉండకూడదని, రాజ్యాంగంలోని 14 అధికరణకు అనుగుణంగా ఉండాలని ధర్మాసనం తెలిపింది. ప్రజా నియమాక ప్రక్రియలో పాదర్శకత, నిస్పక్షపాతం ప్రధానంగా ఉండాలని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది.

**NSD**

**LOK ADALAT:**

జాతీయ లోక్ అదాలత్ లలో కక్షిదారులకు నష్టపరిహారం చెల్లించడంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సాధికార సంస్థ మొదటి స్థానం సాధించింది. ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. కేసుల పరిష్కారంలో రెండవ స్థానంలలో ఉండగా, నష్ట పరిహారం చెల్లింపులో తెలంగాణ న్యాయ సేవల సాధికార సంస్థ మొదటి స్థానంలో ఉంది.

**PN**

**ED:**

పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యకు సంబంధించి మాజీ మంత్రి మల్లారెడ్డికి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. పీజి మెడికల్ సీట్ల అక్రమ అమ్మకాలకు సంబంధించిన దర్యాప్తులో భాగంగా ఈ నోటీసులు పంపారు. గత జూన్ లో ఈడీ మల్లారెడ్డికి చెందిన 12 ప్రైవేట్ వైద్య కళాశాలల మీదు దాడి చేసి కీలకమైన పత్రాలు, పెన్ డ్రైవ్ లు, హార్డ్ డిస్క్ లు మొదలైన ఎలక్ట్రానిక్ రుజువులను స్వాధీనం చేసుకుంది. మల్లారెడ్డి, తదితరులు పిజి వైద్య సీట్లు అక్రమ అమ్మకానికి పాల్పడ్డారని ఈడి అనుమానిస్తుంది. ఇందుకు సంబంధించిన సమాచారం అందుకున్న ఈడి చేసిన దాడుల్లో నేర రుజువుకు సంబంధించిన పత్రాలను, రుజువులను స్వాధీనం చేసుకుంది.

**PN**

**ALL INDIA RADIO: HYDERABAD**